తెలుగు దినపత్రిక https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 92 పేజీలు : 08 | గురువారం 26-3- 2026 వెల: 3 రూ/.

## ఇంధన భద్రతపై అఖిలపక్ష సమావేశం
### - పటిష్టంగా ఉందని కేంద్రం స్పష్టం



**న్యూఢిల్లీ** ఇరాన్ వార్ నేపథ్యంలో భారత్ లో ఇంధనం, చమురు కొరత పెరుగుతున్నాయి. పైకి ప్రభుత్వం ఎలాంటి కొరతలూ లేవని రోజూ చెప్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయి. దీంతో వాస్తవ పరిస్థితిపై సోషల్ మీడియాలో సెటైర్లు సైతం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసిన కేంద్రం దాదాపు గంటా 45 నిమిషాల పాటు వివరణ ఇచ్చింది. దేశంలో గ్యాస్, చమురు నిల్వల పరిస్థితిపై ఇందులో క్లారిటీ ఇచ్చింది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన భద్రతపై అఖిలపక్ష సమావేశంలో కేంద్రం స్పష్టత ఇచ్చింది. భారతదేశ ఇంధన భద్రత పటిష్టంగా ఉందని, అదనపు చమురు, గ్యాస్ వస్తున్నాయని రాజకీయ పార్టీలకు హామీ ఇచ్చింది.

2లో..

## ఇరాన్‌పై 15,000 బాంబులు వేశాం
### - 3 వేల లక్ష్యాలపై దాడులు చేసామన్న ఇజ్రాయెల్

**జెరూసలేం** యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ, గత ఏడాది జూన్ నెలతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ బాంబులు వేశామని తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్‌పై అమెరికాతో కలిసి ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ సైన్యం 15 వేల బాంబులను ఇరాన్‌పై ప్రయోగించిందని కాట్జ్ వెల్లడించారు. గత ఏడాది జూన్‌లో 12 రోజుల పాటు జరిగిన సంఘర్షణ సమయంలో కంటే నాలుగురెట్లు

2లో..



## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు
### - హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

**న్యూఢిల్లీ** హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది. ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్

2లో..





## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు
### - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ** ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది.

2లో..

## 40 ఏళ్ల కాంగ్రెస్ ప్రయాణానికి ముగింపు
### - కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా




- కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా
- గత 20 నెలలుగా పార్టీలో తీవ్రమైన మానసిక క్షోభకు గురయ్యానన్న జీవన్ రెడ్డి
- రాహుల్ విధానాలకు విరుద్ధంగా ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపాటు
- తమను ఇబ్బంది పెట్టిన వారికి పెద్దపీట వేస్తున్నారని విమర్శ
- ఇకపై తన పోరాటం రేవంత్ విధానాలపైనే అని వెల్లడి

**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీతో ప్రయాణానికి ముగింపు పలికారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను విడుదల చేశారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు, అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర మనస్తాపానికి గురైన జీవన్ రెడ్డి మార్చి 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. రాజీనామా ప్రకటన వెలువడగానే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దగ్గర నుంచి ఏఐసీసీ దూతల వరకు వెళ్లి బుజ్జగించినప్పటికీ ఫలించలేదు. చివరకు మార్చి 25న మాజీమంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటటించారు. ఈ సందర్భగా రాజీనామా లేఖను అధిష్టానానికి పంపించారు. నాలుగు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ తనకు పలు అవకాశాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జరుగుతున్న పరిణామాలను లేఖలో జీవన్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. జగిత్యాల అసెంబ్లీ

2లో..

## పాకిస్థాన్ మాదిరి భారతదేశం 'దళారీగా వ్యవహరించదు'
### - అఖిలపక్ష సమావేశంలో జైశంకర్ కీలక వ్యాఖ్య



**న్యూఢిల్లీ** పాకిస్థాన్ మాదిరిగా భారతదేశం అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరాన్‌పై

2లో..

## ఇప్ప సారా తెచ్చిన చిచ్చు
### - ఇప్పపువ్వుకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దన్న బీజేపీ ఎమ్మెల్యే - బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం - ఆ పేరు తీసుకురావడాన్ని తప్పుబట్టిన మంత్రులు - తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి

**హైదరాబాద్** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇప్ప సారా , దాని ప్రయోజనాల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ ఇప్ప సారాపై పలువురు సభ్యులు కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఇప్ప పువ్వ సారా అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడిన రాకేష్ రెడ్డి,

2లో..



## ఆ పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారు
### - దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కనిపిస్తోందా అని ప్రశ్న

**హైదరాబాద్** ప్రాంతీయ అసమానతల పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారా అని మండిపడ్డారు. దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కనిపిస్తోందా అని ప్రశ్నించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ఓడిపోతుందనే ఆందోళన వారిలో మొదలైనట్లుగా ఉందని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా పారడం లేదని ఎద్దేవా చేశారు. అందుకే దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ వారు కొత్త డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మహిళలంటే

2లో..



## మళ్లీ మొదటికొచ్చిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం
### - ఏడుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు. అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే

2లో..





## శ్రీరామనవమికి కవిత కొత్త పార్టీ
### - తెలంగాణ ప్రజాజాగృతి ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు

**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి (మార్చి 27వ తేదీ)రోజున కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు తాజాగా సమాచారం అందుతోంది. ఈ నెల

2లో..

అక్షరగళం



# బద్వేలు రూరల్ నియోజకవర్గంగా పోరుమామిళ్ల

**- వచ్చే ఎన్నికల నాటికి బద్వేలు అసెంబ్లీ జనరల్ కానుందా ?**

**- గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వ్ ఉన్న బద్వేలు**

**- పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు**

**బద్వేలు** ఇప్పటివరకు ఏడు మండలాలతో కలిసి ఉన్న బద్వేలు నియోజవర్గం పునర్ విభజన తో ప్రత్యేకంగా బద్వేలు రూరల్ పేరుతో పోరుమామిళ్ల కేంద్రంగా మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి బద్వేల్ నియోజకవర్గం లో బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు అట్లూరు బి కోడూరు కాశినాయన గోపవరం మండలాలు ఉన్నాయి ఇప్పుడు పోరుమామిళ్ల కేంద్రంగా బద్వేల్ ఏర్పాటు కానున్నట్లు సమాచారం రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఉమ్మడి కడప జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు కడప రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి ఇప్పుడు అసెంబ్లీ స్థానాల సంఖ్య 15 కు పెరగవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు అందులో పోరుమామిళ్ల ఎర్రగుంట్ల లక్కిరెడ్డిపల్లె కడప గ్రామీణ నియోజకవర్గంతో పాటు మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది బద్వేలు రూరల్ నియోజకవర్గ పోరుమామిళ్ల కేంద్రంగా ఏర్పాటు అయ్యే పోరుమామిళ్ల మండలం బి కోడూరు కాశి నాయన కలసపాడు మండలాలతోపాటు మైదుకూరు నియోజకవర్గంలోని బ్రహ్మంగారి మఠం మండలం కూడా కలిసే అవకాశం ఉంది ఇక బద్వేలు నియోజకవర్గం లో బద్వేలు గోపవరం అట్లూరు మండలాలు ఉండనున్నాయి నియోజకవర్గ విభజనపై ఆశావాహులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు గత 25 సంవత్సరాలుగా బద్వేల్ అసెంబ్లీ రిజర్వు స్థానంగా ఉంది విభజన జరిగితే బద్వేల్ అసెంబ్లీ జనరల్ అవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప జిల్లాలోని రాజకీయ ఉత్సాహవంతుల్లో ఎక్కడలేని విధంగా పరుగులు పెట్టిస్తుంది ప్రస్తుతం కడప జిల్లాలో పులివెందుల జమ్మలమడుగు బద్వేలు కడప ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం ఉన్నాయి తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు పెంపు దమాషా ప్రకారం చూస్తే రెండు నుంచి మూడు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది తాజా నిర్ణయం ప్రకారం ఎర్రగుంట్ల కడప గ్రామీణ పోరుమామిళ్ల కొత్త నియోజకవర్గాలు రానున్నాయి 1.50 లక్షలు ఓట్లు ఉండేలా కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది దీంతో కడప కడప గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అవకాశాలు ఉన్నాయి

అవసరమైతే సిద్ధవటం మండలాన్ని కడప గ్రామీణ నియోజకవర్గంలో కలిపే అవకాశం ఉంది ప్రతిపాదిత, ఎర్రగుంట్ల నియోజకవర్గం కింద ఎర్రగుంట్ల ముదునూరు వీరుపు నాయుడు పల్లె తొండూరు కొండాపురం సింహాద్రిపురం మండలాలను చేర్చే అవకాశం ఉంది మూడోది ఏర్పాటు చేస్తే బద్వేలు మైదుకూరు పొద్దుటూరు నుంచి అవకాశం ఉంది పోరుమామిళ్ల పొద్దుటూరు గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశాలు లేకపోలేదు రాష్ట్రంలో పెరిగే పార్లమెంట్ స్థానాలను పరిగణలోకి తీసుకుంటే కడప జిల్లా నుంచి ఒక నియోజకవర్గానికి అవకాశం ఉంది పట్టణ ప్రాథమిక జనాభా ఓట్ల సంఖ్యను బట్టి ప్రొద్దుటూరు పార్లమెంటు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఇప్పటికే జిల్లాలో కడప కింద కడప రాజంపేట ప్రతిపాదిత కడప గ్రామీణ కమలాపురం బద్వేలు నియోజకవర్గాలు వచ్చే వీలు ఉంది ప్రొద్దుటూరు పార్లమెంట్ పరిధిలోకి పులివెందుల ప్రతిపాదిత ఎర్రగుంట్ల మైదుకూరు జమ్మలమడుగు పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉంది విభజన జరిగితే పెరిగే స్థానాల్లో తమ అదృష్టం ఎలా ఉందో చూసుకోవచ్చు అనిప్రధాన పార్టీలకు చెందిన వారు ఎంతో ఆశపడుతున్నారు

## మైదుకూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పుట్టా



**కడప** మైదుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు..మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీరామ్ నగర్లో సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు..15 లక్షలు నిధులతో రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. . టెంకాయ కొట్టి ప్రారంభించిన సిండికేట్ సొసైటీ చైర్మన్ పాశం మారుతి..త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశించారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు స్థానిక టిడిపి నాయకులకు శాలువా పూలమాలతో సొసైటీ చైర్మన్ భాష్యం మారుతి ఘనంగా సన్మానించారు..రోడ్డు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించిన పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర టిడిపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, ఏఈ నిరంజన్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్

**- రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత.**

**వీణవంక** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోరె చంద్రయ్య మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి వెంటనే మృతుడి నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.ఈ కష్ట సమయంలో అండగా నిలుస్తూ రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ తో పాటు వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్య క్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మ య్య,అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్య దర్శి ముద్దసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఽ

## మళ్లీ మొదటికొచ్చిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి.

ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది. ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది. మరోవైపు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామనవమికి కవిత కొత్త పార్టీ

27వ తేదీన ఉదయం 8 గంటలకు కల్వకుంట్ల కవిత.. తన కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారని సంబంధిత వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. తన పార్టీకి తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరును కవిత ఖరారు చేశారు. త్వరలోనే పార్టీ నమోదు ప్రక్రియ పూర్తి కానుండటంతో అధికారికంగా ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.మరోవైపు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే.

అయితే తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే తన పార్టీ జెండా, గుర్తు, విధివిధానాలను కవిత వెల్లడించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం ప్రకారం సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తమ పార్టీ పని చేయనున్నట్లు కవిత ఇప్పటికే ప్రకటించారు. ఇక తెలంగాణ యువతకు, ఉద్యమకారులకు తాను పెట్టబోయే పార్టీలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కూడా కవిత వెల్లడించారు. అదే సమయంలో పార్టీని పెట్టే రోజునే.. కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## జమ్మికుంటలో జెపీఎల్ సీజన్-3 ప్రారంభం

**- యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి**



**జమ్మికుంట :** జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ (జెపీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, క్రీడాకారులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని, తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలని సూచించారు.ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్ దిడ్డి కోమల, దిడ్డి రాము, మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్, రాము, క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరం



**కరీంనగర్:** తొమ్మిదవ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన యువ ఆపద మిత్ర పథకం శిక్షణ శిబిరంలో భాగంగా విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది.విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఏ.కే. జయంత పాల్గొని కెడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. విపత్తు నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, అప్రమత్తతతోనే ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించవచ్చని తెలిపారు.విపత్తులు ఎప్పుడు, ఎక్కడ సంభవించినా తక్షణ స్పందనతో సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సమకూర్చి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ అంశంపై అవగాహన కలిగిన వారు ఇతరులకు తెలియజేస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.కెడెట్లకు ప్రాయోగికంగా శిక్షణ ఇచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు నిర్వహించారు. విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలను ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. కెడెట్లు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా అగ్నిమాపక అధికారి రాజ్‌కుమార్, ఏఎస్ఐ మహేందర్, డీవీఆర్ ఆపరేటర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చివరగా విపత్తు సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు.

## పాకిస్థాన్ మాదిరి భారతదేశం 'దళారీగా వ్యవహరించదు'

ఐదు రోజుల పాటు దాడులను ఆపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. చర్చల అనంతరం తదుపరి నిర్ణయం ఉంటుందని రెండు రోజుల క్రితం వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. "పాకిస్థాన్ మాదిరి భారతదేశం దళారీగా వ్యవహరించదు" అని జైశంకర్ అఖిలపక్ష సమావేశంలో వ్యాఖ్యానించారని సంబంధిత నాయకులను ఉద్దేశిస్తూ పీటీఐ తన కథనంలో పేర్కొంది. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి పాకిస్థాన్, టర్కీ సహా పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో జైశంకర్ పైవ్యాఖ్యలు చేశారు. 1981 నుంచి అమెరికా పాకిస్థాన్‌ను ఉపయోగించుకుంటోందని, ఈ క్రమంలో మధ్యవర్తిత్వం అంశం కొత్తేమీ కాదని అన్నట్లు ఆ కథనంలో పేర్కొంది. పశ్చిమాసియా సంక్షోభంపై మాట్లాడేందుకు పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో 'మనది దలాల్ దేశం కాదు' అని వ్యాఖ్యానించారని తెలుస్తోంది. ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోందని, దీనికి త్వరగా ముగింపు పలకాలని తనకు ఫోన్ చేసిన ట్రంప్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఈ సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఢిల్లీ మౌనంగా ఉంటోందన్న ప్రతిపక్షాల ఆరోపణలపై కూడా ఆయన స్పందించారు. ఈ అంశంపై మనం ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని తెలియజేశారు. ఖమేనీ మృతిపై ఆలస్యంగా స్పందించారన్న వార్తలను కూడా జైశంకర్ కొట్టిపారేశారు. ఇరాన్ రాయబార కార్యాలయం తెరవగానే విదేశాంగ కార్యదర్శి పర్యటించి సంతాప సందేశం రాశారని గుర్తు చేశారు. గల్ఫ్ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, దేశీయ ఇంధన భద్రత తమ ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ అఖిల పక్ష సమావేశంలో ప్రభుత్వం స్పష్టం చేసిందని పీటీఐ కథనం పేర్కొంది. ఈ వ్యవహారంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం పాత్ర పోషిస్తుంటే మనం మూగ ప్రేక్షకులుగా మిగిలిపోయామని కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఇంధన భద్రతపై అఖిలపక్ష సమావేశం

దేశంలో "తగినంత ఇంధన భద్రత" ఉందని, ఇంధన అవసరాలు తగినంతగా తీరుతున్నాయని తెలిపింది. ఇప్పటికే ముందస్తు బుకింగ్‌లు చేశామని, పలు దేశాలతో చర్చలు జరుపుతున్నామని, అలాగే ఎలాంటి అంతరాయం కలగకుండా సరఫరా మార్గాలను కూడా వైవిధ్యపరుస్తున్నామని పేర్కొంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఎల్‌పిజి లభ్యత, రవాణాపై ప్రతిపక్షాలు లేవనెత్తిన ఆందోళనలపై స్పందిస్తూ అంతా అదుపులోనే ఉందని, రాబోయే 4-5 రోజుల్లో నాలుగు నౌకలు రేవుకు చేరుకోనున్నాయని తెలిపింది. ఎలాంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ప్రభుత్వం భౌగోళిక రాజకీయాలపై పూర్తి పట్టుతో ఉందని, వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేసింది. ఆందోళన చెందాల్సిన పనిలేదని, అందరినీ కలుపుకొని పోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రతిపక్షం ఎప్పుడైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపవచ్చని కేంద్రం హామీ ఇచ్చింది.

## ఇరాన్‌పై 15,000 బాంబులు వేశాం

బాంబులు ఉపయోగించినట్లు తెలిపారు. ఇరాన్‌లోని 3,000 లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలిపారు. అయితే ఇరాన్‌పై దాడిని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో తమకు సంబంధం లేదని ఇజ్రాయెల్ చెబుతోంది.

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు

నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది

## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు

పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. "దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది" అని ఆయన నివేదించారు. అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 40 ఏళ్ల కాంగ్రెస్ ప్రయాణానికి ముగింపు

నియోజకవర్గానికి సంబంధించి జరుగుతున్న పరిణామాలను 2024 అక్టోబర్ 24 కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణ గురించి, మార్గదర్శకం చేసేవిధంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే ఏడాది కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరం అని లేఖలో జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలం వివిధ హటరీదాలతో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం శాసన సభలో, శాసన మండలిలో ఏకపక్షంగా పోరాటం చేసినట్లు జీవన్ రెడ్డి లేఖలో చెప్పుకొచ్చారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించకపోవడం దానికితోడు నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వపరంగా నామినేటెడ్ పోటులన్నింటిలో కూడా ఫిరాయింపు వీ.నా.నా. సలహా, సూచనల మేరకే నియామకాలు చేయడం బాధించింది అని అన్నారు. చివరికి మున్సిపల్ ఎన్నికల సందర్భంలోనూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి ఒకవైపు స్పీకర్ పరిధిలో ఫిరాయింపు అంశానికి సంబంధించి విచారణ కొనసాగుతున్న తరుణంలో ఫిరాయింపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయిన సంజయ్ కుమార్‌న ఆహ్వానించడం రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘించడమేనని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఆహ్వానించడం ప్రత్యక్షంగా రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడంతోపాటు జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ జై భీం, జై బాపు. జై సంవిధాన్ నినాదానికి తూట్లు పొడిచినట్లేనని లేఖలో జీవన్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ నిబంధనలను నీరు గారుస్తుండటాన్ని జీర్ణించుకోలేక ఆ సమావేశం నుండి తాను మనస్థాపానికి గురై వాకౌట్ చేసి బయటకు రావాల్సిన పరిస్థితి కల్పిచడంబాధాకరం అని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా ఇబ్బందులు తలెత్తాయని మాజీమంత్రి జీవన్ రెడ్డి ప్రస్తావించారు. 50స్థానాలకుగాను 30 స్థానాల అభ్యర్థులకుపైగా కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని ఫిరాయింపు ఎమ్మెల్యే ప్రతిపాదనలకు అనుగుణంగా నిర్ణయించడంతో విధిలేని పరిస్థితులలో ఆరంభం నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారికి అన్యాయం జరిగింది అని ప్రస్తావించారు. గత శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన వారిని కాకుండా ఫిరాయింపు ఎమ్మెల్యే సూచనకు అనుగుణంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిని ఎంపిక చేయడం బాధించింది అని లేఖలో ప్రస్తావించారు. గత 20 మాసాల నుండి కూడా నియోజకవర్గ స్థాయిలో ఏకపక్షంగా ఫిరాయింపు ఎమ్మెల్యేకు ప్రభుత్వపరంగా, పార్టీపరంగా ప్రోత్సాహం కల్పిస్తుండటంతో ఆరంభం నుండి దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా నీడన ఉన్న కార్యకర్తలు నిరాశ, నిస్పృహలకు గురయ్యారని అన్నారు. స్వయంగా తాను కూడా గత 20 మాసాల నుండి అనుభవిస్తున్న మానసిక క్షోభను అధిగమించలేక చివరికి కాంగ్రెస్ పార్టీ వీడే పరిస్థితి ఏర్పడటం బాధాకరం అని అన్నారు. అయినప్పటికి నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని వీడి కాంగ్రెస్ పార్టీని వీడుతూ ఏఐసీసీ సభ్యత్వంతోపాటు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను అని లేఖలో వివరించారు. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తనకు కల్పించిన వివిధ హోదాలు, బాధ్యతలు, గుర్తింపునకు మాజీమంత్రి జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ఆ పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారు

ద్వేషమని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే దేశాన్ని సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని అన్నారు. మహిళలకు 33 శాతం సీట్లు ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వచ్చిన నష్టమేమిటని ప్రశ్నించారు.

## ఇప్ప సారా తెచ్చిన చిచ్చు

ఇందిరాగాంధీ పేరును ప్రస్తావించడం గందరగోళానికి కారణం అయింది. రాకేష్ రెడ్డి తీరుపై మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని అవమానించారంటూ మండిపడ్డారు. ఇప్ప పువ్వు సారా పథకానికి మాత్రం ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి కారణం అయ్యాయి. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా ఇంకా ఏదైనా పేరు పెట్టుకోవాలని ఆయన వెటకారంగా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, తప్పుబట్టారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాకేష్ రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.దివంగత మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేరును ఇప్ప సారా విషయంలో ప్రస్తావించి బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అవమానించారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బీజేపీ నేతలు ఇందిరమ్మ మీద ఇప్పటికీ అక్కసును వెళ్లగక్కుతున్నారని మంత్రి సీతక్క తీవ్రంగా మండిపడ్డారు. ఇందిరా గాంధీని అవమానించేలా మాట్లాడటం అంటే మహిళా సమాజాన్ని మొత్తం అవమానించినట్లేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీని ఉక్కు మహిళ, దుర్గా మాతా అని గతంలో వాజ్‌పేయి అన్న వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. అయితే తాను చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారానికి కారణం కావడంతో ఎట్టకేలకు రాకేష్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తనకు ఇందిరా గాంధీపై గౌరవం ఉందని ఆ గౌరవంతోనే ఆమె పేరును పెట్టొద్దని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఇప్ప పువ్వు సారా తయారీ కేంద్రం ఉండాలని సూచించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతీ పథకానికి ఇందిరమ్మ పేరును పెట్టడం అలవాటు అని ఈ నేపథ్యంలోనే కొత్తగా తీసుకువచ్చే ఇప్పసారా పథకానికి మాత్రం ఆమె పేరు పెట్టొద్దని సూచించినట్లు వివరణ ఇచ్చారు. తాను చేసిన సూచనలో ఎలాంటి తప్పు లేదని తెలిపారు. ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని, ఆమె అంటే తనకు ఎంతో గౌరవమని చెప్పారు. ఆమె కేవలం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాత్రమే కాదని భారతదేశ మాజీ ప్రధానమంత్రి కూడా అని వెల్లడించారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్

గురువారం - 26 మార్చి 2026 - పేజీలు


# చిన్న మున్సిపాలిటీలపై వివక్షా విధానమా

- టాక్స్ రాయితీ జీవో వెంటనే జారీ చేయాలి
- కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ డిమాండ్



కల్వకుర్తి, మార్చి 25(అక్షరగళం):ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చిలో టాక్స్ వసూలు సందర్భంగా గత ప్రభుత్వాలు ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ టాక్స్ ఎరియర్స్‌లో 90శాతం వరకు మాఫీ చేసే ఆనవాయితీ పాటించేవని బుధవారం మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ అన్నారు.నేడు ప్రభుత్వం ఈ పద్ధతిని పూర్తిగా నిలిపివేసి, గత సంవత్సరం ఎరియర్స్ చెల్లించడానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఆయన విమర్శించారు.జిహెచ్ఎంసిలో మూడు నెలలుగా రాయితీలు కల్పిస్తూ పన్ను చెల్లించేశీదుకు వెసులుబాటు కల్పించిందని అన్నారు.జిహెచ్ యెమ్ సి మాదిరిగా చిన్న మున్సిపాలిటీలకు జీవో వర్తింప జేయాలని అన్నారు.ఈ సంవత్సరం కూడా 90శాతం ఎరియర్స్ మాఫీపై ఎలాంటి జీవో విడుదల కానప్పటికీ, జిహెచ్ఎంసి పరిధిలో మాత్రం మూడు నెలలుగా రాయితీలతో వసూళ్లు కొనసాగుతున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. చిన్న మున్సిపాలిటీలకు ఒక విధానం,పెద్ద మున్సిపాలిటీలకు మరో విధానం అమలు చేయడం ప్రభుత్వం చూపుతున్న ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.వ్యాపార సముదాయాలు, దుకాణాలు టాక్స్ చెల్లించకపోతే తాళాలు వేస్తామనే బెదిరింపులకు విచ్చేయడం సమంజసం కాదని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో చాలామంది ఇంటి పన్నుల కంటే వాటిపై పడుతున్న ఇంట్రెస్ట్ అధికంగా ఉండి ప్రజలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ప్రజలకు వ్యాపారులకు టాక్స్ చెల్లించేందుకు మానవతా దృక్పథంతో వారికి తగిన గడువు ఇవ్వాలని షాహిద్ డిమాండ్ చేశారు.జిహెచ్ఎంసి తరహాలోనే చిన్న మున్సిపాలిటీలకు కూడా రాయితీ జీవో వెంటనే జారీ చేయాలని ఆయన ప్రభుత్వం, మున్సిపాల్ అధికారులను కోరారు.

# ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



కల్వకుర్తి మార్చి 25 (అక్షర గళం) కల్వకుర్తి నియోజకవర్గములోని ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ 5వ వార్డులోని పేదలను ఆదుకోవడమే లక్ష్యమని గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

- వినియోగదారులు సహకరించాలి

**కల్వకుర్తి మార్చి 25 (అక్షర గళం)** కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని నీ మీద గ్రామాలలో మరమ్మతుల కారణంగా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీను నాయక్ బుధవారం తెలిపారు.33 కెవి అజూం కల్వకుర్తి 33 కెవి తర్నికలు 33 కెవి పోల్కంపల్లి 33 కెవి ఫీడర్స్ ద్వారా సరఫరా అయ్యే ప్రాంతాలు ఈ విధంగా ఉన్నాయి.కల్వకుర్తి ఐపిడిఎస్ ఉపకేంద్రము నుండి 11 కెవి కన్యకా పరమేశ్వరి ఫీడరు 11 కెవి తిలక్ నగర్ ఫీడర్ 11 కెవి జెపి నగర్ ఫీడర్ 11 కెవి రామ్ నగర్ తండా ఫీడర్ నుండి సరఫరా అయ్యే ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. తిలక్ నగర్ విద్యానగర్ గాంధీనగర్ కళ్యాణ్ నగర్ ఒకటి మరియు రెండు వాసవి నగర్ గాంధీనగర్ మహిత హాస్పిటల్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా జెపి నగర్ భగత్సింగ్ తండా రాంనగర్ తండా తిమ్మరాజు పల్లి ఎన్నికల రోడ్డు బొక్కల కుంట ఏరియా మరియు ఎల్లికలు ఉప కేంద్రము గుండూరు ఉపకేంద్రము తర్నికల్ ఉపకేంద్రము తోటపల్లి ఉప కేంద్రము వెంకటాపూర్ ఉపకేంద్రము బొల్లంపల్లి ఉప కేంద్రము వెల్దండ మండలము బైరాపూర్ ఉప కేంద్రము వెల్దండ మండలము ద్వారా సరఫరా అయ్యే ప్రాంతాలకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయము ఉంటుంది కావున విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా సమయము ఉదయము 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# వెల్జాల్‌లో ఘనంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మార్చి 25 (అక్షర గళం)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో టాస్క్ సీఈవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల మధ్య టపాకాయలు కాల్చి , కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్, నాయకులు వద్దే రాజు, ఏ శ్రీనివాస్ గౌడ్, సి.లింగం యాదవ్, బి శ్రీనివాసులు, ఎండి నసిర్ , బి రవికుమార్,పులిజాల విష్ణు, కే చెన్నయ్య, ఎస్ వెంకట్ రెడ్డి, టీ జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూబకాసురుల గుట్టురట్టు!

- ఖైదీలైన ఖాకీ అధికారి,మరో ఎనిమిది మంది - నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు కీసర పోలీసుల చాకచక్యం




**కీసర, మార్చ్ 25, (అక్షర గళం) :** అమాయకుల భూములపై కన్నేసి, నకిలీ పత్రాలతో కాజేయాలని చూసిన భారీ భూకబ్జా ముఠాను కీసర పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఈ ముఠాలో ఒక ఏఎస్ఐ (ASI) స్థాయి పోలీసు అధికారి కూడా ఉండటం గమనార్హం. మరణ ధృవీకరణ పత్రాల నుంచి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ల వరకు అన్నింటినీ ఫోర్జరీ చేస్తూ, యజమానులకు తెలియకుండానే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్న ఇద్దరు ప్రధాన నిందితులతో సహా పలువురిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు.

### అసలేం జరిగిందంటే..

పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 16, 17 తేదీల్లో కేశబోయిన రమాదేవి, మదాను మాధురి అనే మహిళలు తమ భూములను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ పత్రాలతో ఇతరులకు బదలాయించారని కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.

### అక్రమ మార్గం ఇలా..

ఈ ముఠా ప్రధానంగా ఖాళీగా ఉన్న ప్లాట్లను, యజమానులు అందుబాటులో లేని భూములను లక్ష్యంగా చేసుకుంటుంది. మొదట అసలు యజమానుల వివరాలు సేకరించి, వారు చనిపోయినట్లు నకిలీ 'డెత్ సర్టిఫికేట్లు' సృష్టిస్తారు. ఆపై నకిలీ వారసులను పుట్టించి, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్లు, సేల్ డీడ్ల ద్వారా భూములను తమ అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తారు.

### నిందితుల వివరాలు:

రెండు వేర్వేరు కేసుల్లో (Cr. No. 241/2026, 248/2026) పోలీసులు నిందితులను గుర్తించారు. మొదటి కేసులో కనకాటి లింగయ్య గౌడ్ (ఏఎస్ఐ), ప్రవీణ్ రెడ్డి, మోడెమ్ సంపత్, కాంబ్లే దీపలను అరెస్ట్ చేయగా.. రెండో కేసులో ఉప్పల వేణు, దొనపాటి వెంకట్ రెడ్డి, గుండిగ జ్యోతి, మదాను ఇన్నయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఫోర్జరీ చేసిన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

### జాగ్రత్త వహించాలి: డిసిపి

"భూముల కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలి" అని మల్కాజిగిరి డిసిపి శ్రీ చ. శ్రీధర్ సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బృందాన్ని ఆయన అభినందించారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని, పరారీలో ఉన్న మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఎన్నికల హామీ మేరకు చీపునుంతల గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణన్నికి సిమెంట్ పంపిణి




**కల్వకుర్తి మార్చి 25 అక్షర గళం** తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామానికి చెందిన మలే రవీందర్ రెడ్డి గారి సహకారంతో గ్రామంలో గత కొంతకాలంగా నిర్మాణం చేసి అసంపూర్తిగా ఉన్న వంకూరి నరసింహ, మిడతా చెన్నమ్మ, వంకూరి చెంద్రమ్మ, కొట్ర అంజమ్మ, బత్తుల జయమ్మ, ఇంజమూరి మంజుల, వంకూరి రాములు మొదలగు ఇండ్లకు కావాల్సిన సిమెంట్ ను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మిమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మలే రామచద్రారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీల ప్రకారం కచ్చితంగా ప్రతీ కుటుంబానికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షులు రామచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధితో పాటు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతీపేద వారికి చేరేలా కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాజీ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు అంజమ్మ, శారదా, ఎస్సీసెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం, నాయకులు పెంటయ్య, శ్యామ్లాల్, వెంకటయ్య,యాదగిరి, శివ, ప్రశాంత్, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్







కల్వకుర్తి, మార్చి 25(అక్షరగళం):కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రాత్రి మహారాష్ట్ర రాష్ట్రంలోని మాలేగావ్ జిల్లా నిరుపేద కుటుంబానికి చెందిన లారీ డ్రైవర్ మోహమ్మద్ ఖాసీం 40 తాను నడిపే వాహనంలోనే అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న ఆమనగల్లు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ తక్షణమే స్పందించి బుధవారం దగ్గర ఉండి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మొహమ్మద్ ఖాసీం మృతదేహానికి త్వరగా పోస్టుమార్టం చేయించి ఆయన బంధువులకు మృతదేహాన్ని అప్పగించి మానవత్వం చాటుకున్నారు. తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ కు ఈ సందర్భంగా మృతుని బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవీ విరమణ ఘనంగా వీడ్కోలు సభ

- ఈ.సి.ఐ.ఎల్ మజ్దూర్ సంఘ్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణ్ కు ఘన సన్మానం
- ఈసీఐఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ ప్రోతిక్ కుమార్ చక్రవర్తి
- సన్మాన సభలో లక్ష్మణ్ దంపతులకు శాలువాలు,గజమాలతో ఘనంగా సత్కారం






**కుషాయిగూడ,మార్చి 25,(అక్షర గళం)** :ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగ కాల పరిమితి వరకు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందాల్సిందే అని ఈసీఐఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ ప్రోతిక్ కుమార్ చక్రవర్తి అన్నారు.మార్చి 31 మంగళవారం రోజు పదవి విరమణ సందర్భంగా బుధవారం ఈసీఐఎల్ ప్రాంగణంలోని ఈసిఓ ఏ బిల్డింగ్ లో పదవీ విరమణ ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఈసీఐఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ ప్రోతిక్ కుమార్ చక్రవర్తి,ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర నాయకులు,ఈసీఐఎల్ బిఎంఎస్ కార్మిక నాయకులు, హాజరై మాట్లాడుతూ...ఈ.సి.ఐ.ఎల్ మజ్దూర్ సంఘ్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయకత్వ ప్రతిభను,యూనియన్ కోసం చేసిన కృషిని పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయన అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.వారి శేషజీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.అనంతరం మజ్దూర్ సంఘ్ యూనియన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ పదవీ విరమణ సందర్భంగా సన్మాన సభలో లక్ష్మణ్ దంపతులకు శాలువాలు,గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ఈసీఐఎల్ – సిఎంసి మెంబెర్స్,ఆఫీసర్స్, కార్మిక సోదర,సోదరి మణులు,ఈసీఎంఎస్ ఆఫీస్ బేరర్స్, ఈ సి ఎల్ డి యు, ఈసీవైపి, ఈ ఈ టి యు సి, వై పి ఈ సి యు,వివిధ కార్మిక సంఘాల నాయకులు,ఆఫీసరు మిత్రులు,ఓపి నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు,సిసిఎస్ వెల్ఫేర్ ఎస్ సి సి,బంధుమిత్రులు స్నేహితులు, శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

## గచ్చుబావి కమిటీ ఆధ్వర్యంలో

# తలసాని గిరిధర్ రెడ్డికి అశ్రు నివాళి



కల్వకుర్తి మార్చి 25 (అక్షరగళం):ఇటీవల మరణించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తలసాని గిరిధర్ రెడ్డి కి గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గచ్చుబావి పునర్వైభవం తీసుకురావడానికి తనవంతుగా విశేష కృషి చేసిన గిరిధర్ రెడ్డికి గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు గచ్చుబావి వద్ద గిరిధర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి చేసిన విశేష కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై కేసు నమోదు...

## – కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి



కల్వకుర్తి మార్చి 25 (అక్షర గళం) పంచముల గ్రామం చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు కల పూర్తి ఎస్సై మాధవరెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఆంద్రి శ్రీవాణి భర్త బాలస్వామి, వయస్సు 24 సంవత్సరాలు, కులం గొల్ల, వృత్తి వ్యవసాయం, గ్రామం పంజుగుల, మండలం కల్వకుర్తి ఫిర్యాదు ఏమనగా! నా భర్త బాలస్వామి తండ్రి నిరంజన్, వయసు 30 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, గ్రామం పంజుగుల గారితో నాలుగు సంవత్సరాల క్రితం నాకు వివాహం జరిగినది, ఇద్దరు కుమార్తెలు సంతానం కలరు. మా అన్న కడారి మల్లేష్ తాడూరు గ్రామం అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి తీసుకువెళ్లినాడని అట్టి విషయంలో ఆ యువతి తరపు బంధువులైన తాడూరు గ్రామానికి చెందిన జాజాల మల్లేష్, జాజాల సాయిబాబు, జెసిబి బాలు మరియు కొంతమంది గ్రామానికి వచ్చి నా భర్త బాలస్వామి వారికి సహకరించినారని 22వ తారీకు నాడు అర్ధరాత్రి 1గంటకు మా ఇంటికి వచ్చి మమ్ములను లేపి మా నాన్న కడారి పర్వతాలను చేతులతో కొట్టి నా భర్తను, మా నాన్నను అందరు కలిసి బూతులు తిట్టి మా అమ్మాయిని ఎక్కడ దాచారు చెప్పు లేకుంటే పెట్రోల్ పోసి తగలబెడతాము నిన్ను కూడా చంపుతాము అని నా భర్తను బెదిరించినారు. ఈరోజు నేను ఒక్కదాన్నే తాడూరు పోలీస్ స్టేషన్ కు ఈ విషయం గురించి మాట్లాడుకుందాం అని ఉదయం వెళ్ళగా అందాజ 11 గంటల సమయంలో మా గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి నాకు ఫోన్ చేసి నీ భర్త మా పొలంలోని పశువుల దొడ్డిలో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు అని తెలుపగా నేను వెళ్లి చూడగా నా భర్త నిజంగానే చనిపోయి ఉన్నాడు కావున ఇట్టి విషయంలో తాడూరు గ్రామానికి చెందిన పై ముగ్గురు వ్యక్తులు మరియు కొంతమంది కలిసి ఫోన్లో మరియు మా ఇంటి దగ్గరికి, పొలం దగ్గరికి వచ్చి బెదిరించడం వలన ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కల్వకుర్తి ఎస్సై–2 రాజశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

## అసెంబ్లీలో కల్వకుర్తి పట్టణ అభివృద్ధి

# వ్యవసాయ రైతుల సమస్యలపై డిమాండ్

- సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి మార్చి 25 (అక్షరగళం):** తెలంగాణ అసెంబ్లీ ఏడవ రోజు అసెంబ్లీ సమావేశాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణ అభివృద్ధి కల్వకుర్తి పట్టణంలో కొట్ర గేటు నుండి కల్వకుర్తి పట్టణం వరకు ఆరు లైన్ల రోడ్డు విస్తీర్ణ పనులు మరియు నియోజకవర్గ రైతాంగ సమస్యలను లేవనెత్తారు. సాగునీటి పంపిణీలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారు. వెంటనే 20,000 యూనిట్ల స్ప్రింక్లర్ పైపులను మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రిని ఆయన కోరారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి






**నాగారం, మార్చి 25,(అక్షర గళం)** :మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధి రాంపల్లి లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాగారం డివిజన్ పరిధి రాంపల్లి నుండి డబుల్ బెడ్ రూమ్ కు వెళ్లే ప్రధాన రహదారి కి 70 లక్షల వ్యయంతో నూతన బిటి రోడ్డు ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాంటెస్టెంట్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి గౌడ్,వెంకట్,డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి మార్చ్ 25 ( అక్షర గళం)** వంగూరు మండలం పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము పద్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అంకు సురేందర్ పార్థివ దేహం పై పూలమాలలు వేసి మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు జూపల్లి జంగయ్య మైనార్టీ నాయకులు సయ్యద్ నిజాముద్దీన్ వార్డు సభ్యులు తాడెం రేణుక రవి మీసాల శ్రీకాంత్ తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అట్టహాసంగా జనహృదయనేత

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు. - కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన, పల్లె పల్లెనా అభిమానుల సంబరాలు పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు.



**కల్వకుర్తి మార్చి 25 ( అక్షర గళం)** జనం మెచ్చిన జననేత ప్రజా అభిమానానికి ప్రతిరూపం ప్రజలకు ఏ కష్టం వచ్చినా విద్యా వైద్య పరంగా కల్వకుర్తి నియోజకవర్గంలో చెప్పలేని సామాజిక కార్యక్రమాలు చేపట్టిన జన బాంధవుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం లో పల్లె తండ పట్టణం ఊరు వాడ గల్లీ గల్లీలలో సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని 230 గ్రామాలలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి ఆనందోత్సవాన్ని పంచుకున్నారు. గ్రామాలలో పెద్ద ఎత్తున సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కట్ అవుట్లను ఏర్పాటుచేసి జన్మదిన వేడుకల సంబరాలను అంబరాని అంటాయి. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ కేరింతలు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పల్లెల్లో, తండాలలో, గల్లీ గల్లీలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి, వెల్దండ, కడ్తాల్ లో ఆయన అభిమానులు భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సుంకిరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దేవాలయాలో ప్రత్యేక పూజలను చేశారు. ప్రజల విశ్వాసం ఆయన చేస్తున్న సేవల పట్ల అభిమానంతో ప్రజలు స్వచ్ఛందంగా వేడుకలను



నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సామాజిక సేవలు చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగొన్న సుంకి రెడ్డి రాఘవేంద్ర రెడ్డికి రోజు రోజు ప్రజాదారణ నెలకొంటుందని పలువురు నాయకులు ప్రజలు మాట్లాడుతూ విద్య వైద్యం




ఉపాధి రంగాలలో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలు ప్రజల జీవితాలలో సానుకూల మార్పు తెస్తున్నందుకే ఈ ప్రాంత ప్రజలు రాబోయే రోజుల్లో సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# శ్రీరాముడు ధర్మానికి ప్రతీక

## – విలువలతో ముందుకు సాగాలి

## – అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి




**కరీంనగర్ :** శ్రీరామనవమి ముందస్తు వేడుకలు అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం ఆకట్టుకుంది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతీక అని అన్నారు. ప్రేమ, ఆప్యాయతలకు గొప్ప నిర్వచనమని చెప్పారు. రామాయణం అధ్యయనం ద్వారా విద్యార్థులకు మంచి విలువలు వస్తాయని సూచించారు. దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. విదేశాల్లో కూడా ఈ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనందకరమని అన్నారు. విద్యార్థులు లవకుశుల వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రామాయణ ఘట్టాలను ఆవిష్కరించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. “జై శ్రీరామ్” నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# మేము వైయస్ జగన్ విశ్వాస పాత్రులం
# మమ్ములను కుక్కలతో పోల్చిన సంతోషమే

- జగన్‌కు దమ్ము, ధైర్యం లేక కాదు మానవత్వం ఉండబట్టే జవాబు ఇవ్వలేదు
- మేము సైతాన్ సైన్యం కాదు, జగనన్న సైన్యం అందుకే వాస్తవాలను ధైర్యంగా మాట్లాడుతున్నామ్.
- వైయస్ అవినాష్,రాచమల్లు ల వ్యాఖ్యల కు జవాబు చెప్పలేకే అసందర్భంగా ప్రేలాపనలు.
- పీసీసీ చీఫ్ షర్మిలమ్మ పై వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యనీ ఫైర్.



**కడప** వైఎస్ విజయమ్మ తల్లిగా వైఎస్ జగన్ తో మాట్లాడే చనువు,బాధ్యత ఉన్నప్పటికీ మాట్లాడకుండా జగన్ రాజకీయ పతనాన్ని కోరి ... షర్మిలమ్మను రక్షించేందుకు మద్దతుగా విజయమ్మ స్టేట్మెంట్ కు నోటరీ చేసి విడుదల చేయడం కూటమినేతల కుట్రలో భాగమని,ఉన్న వాస్తవాలను వైయస్ జగన్ విశ్వాస పాత్రులనీగా వైఎస్ కుటుంబ కీర్తి మసకబారకూడదనే సదుద్దేశంతో మేము మాట్లాడామని అలాంటి మమ్ములను కుక్కలు మొరుగుతున్నాయి అంటూ విశ్వాసానికి మారు పేరైన కుక్కలతో పోల్చడం సంతోషదాయకమే గానీ మీలాంటి చెల్లెళ్లతో పోల్చకపోవడం అత్యంత సంతోషదాయకమని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యనీ వెంకటసుబ్బారెడ్డి పిసిసి చీఫ్ షర్మిలమ్మ పై ఫైర్ అయ్యారు. దువ్వూరు మండలం,గుడిపాడు గ్రామంలోని దువ్వూరు సింగల్ విండో మాజీ చైర్మన్ తుమ్మల మస్తాన్ రెడ్డి స్వగృహంలో మంగళవారం రెడ్యనీ విలేకరులతో మాట్లాడుతూ పిసిసి చీఫ్ షర్మిలమ్మ విజయవాడలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నిస్సిగ్గుగా అబద్ధాలను నీచ,నికృష్ట భాషతో మాట్లాడటం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు.తండ్రి చనిపోయినా ఆస్తి లో తన చెల్లెలు కి వాటా ఇచ్చే అన్నదమ్ములు ఉంటారని,తన సొంత ఆస్తిలో వాటా ఇచ్చే ఏకైక అన్న వైఎస్ జగన్ మాత్రమే కానీ... షర్మిలమ్మకు జగన్ సొంత వాటా ఇచ్చినా ధన దాహం... ఆస్తి దాహం తీర లేదని,షర్మిలమ్మ, ఆమెకు అండగా విజయమ్మ ఇష్టం వచ్చినట్లు గ్లోబెల్స్ మించి వైయస్ జగన్ పై విష ప్రచారం చేయడం,అబద్ధాలను శత్రువులకు మించి మాట్లాడినా వారిపై మానవత్వం,ప్రేమ, అభిమానం ఉండబట్టే జగన్ వారికి జవాబు ఇవ్వడం లేదని, దమ్ము,ధైర్యం లేక కాదన్న నగ్న సత్యాన్ని గుర్తించి మసులుకోవాలని వారికి ఆయన వారికి హితవు పలికారు. మీరు వైయస్ జగన్ పైనే కాకుండా... వాస్తవాలు మాట్లాడే మాలాంటి వారిని సైతాన్ తో పోల్చడం సిగ్గుచేటని మేము సైతాన్ సైన్యం కాదని,జగనన్న సైన్యం కాబట్టే వాస్తవాలను నిర్భయంగా, నీతి,నిజాయితీ తో మాట్లాడుతున్నామని ఆయన పేర్కొన్నారు. వివేక హత్యపై జగన్, వైయస్ భారతి లు నిజం ఏమిటో చెప్పాలని షర్మిలమ్మ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని,దీనిపై నిజమేమిటో డా॥ నర్రెడ్డి సునీతమ్మ ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి లు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.నలుగురు మనమల్లు,మనమరాల్లకు ఆస్తిని సమానంగా పంచాలని డా॥వైయస్ రాజశేఖర్ రెడ్డి చెప్పినట్లు విజయమ్మ దేవుడు సాక్షిగా ప్రస్తావించారని షర్మిలమ్మ వెలువరించడం దుర్మార్గమని,ఆ వాటా వైయస్ఆర్ ఉన్నప్పుడే పంచారని...షర్మిలమ్మ బ్లాక్ మెయిల్ తోనే విజయమ్మ లాంటి గొప్ప మహిళలతో అబద్ధాలు ఆడిస్తోందని ఆయన నిశితంగా విమర్శించారు. వివేక మరణం పై సాక్షి చానల్లో గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేశారని పదే పదే చెప్పే సునీతమ్మ,షర్మిలమ్మ లు ఆనాడు ఏబిఎన్ లో తన స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూసిన వైయస్ వివేకా అని,ఈటీవీలో వైయస్ జగన్ చిన్నాన్న వైయస్ వివేకనంద రెడ్డి హఠాన్మరణం అంటూ చేసిన ప్రచారాలపై ఎందుకు నిలదీయరని? ఎందుకు ప్రశ్నించరని? ఆయన సూటిగా ప్రశ్నించారు. కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ,ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యుడు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలపై షర్మిలమ్మ జవాబు ఇవ్వలేక అసందర్భం ప్రేలాపనలు, అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుపడ్డారు.నందమూరి బాలకృష్ణ ఇంట్లో కాల్పులు జరిపినా,నారా రామమూర్తి నాయుడు తన అన్న చంద్రబాబు నాయుడు పై పోటీకి సై అన్నా,ఎన్టీఆర్ పై కుటుంబ సభ్యులంతా తిరుగుబాటు చేసినా... చెప్పులు వేయించినా,నందమూరి హరికృష్ణ సొంత పార్టీ పెట్టినా, ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య చేసుకుని మరణించినా అవి వారి సొంత సమస్యలని నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గానీ,నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గానీ ఏనాడు నోరు మెదపలేదని నేడు జగన్ కుటుంబం ఆస్తి గొడవల్లో ఎల్లో మీడియా ఛానల్లు కూటమినేతల ప్రమేయంతో తలదూరుస్తూ,విషం చిమ్ముతున్నారని వారి కుటుంబ సమస్యలు వారు వారు తేల్చుకుంటారని మధ్యలో మీకెందుకని ఆయన నిలదీశారు.ఏనాటికైనా వాస్తవాలు బయట పడతాయని...నిజం నిప్పు లాంటిదని ఆయన పేర్కొంటూ వైయస్ జగన్ ఎప్పటికైనా కడిగిన ముత్యంలా ప్రజల గుర్తిస్తారని... జగన్ విజయాన్ని ఎవరు ఆపలేరని.. సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవం అని రెడ్యనీ విశదీకరించారు.విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నేతలు గుడిపాడు సర్పంచ్ రాజుపాలెం మాబు షరీఫ్, కమ్మర సుబ్బనాచారి, ఎర్రగుంట్ల నాగమోహన్ రెడ్డి, ఇచ్చు కత్తుల మహమ్మద్ గౌస్ లు పాల్గొన్నారు.

## రామాలయం పున:ప్రతిష్ట
## మహోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్



**మంగళగిరి:** మంగళగిరి పట్టణం కొప్పురావుకాలనీలో నూతనంగా రామాలయ పున:ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య హనుమత్ లక్ష్మణ సీతాసమేత రాముల వారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం స్వామివార్లను దర్శించుకుని మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పునర్ నిర్మాణానికి మంత్రి లోకేష్ రూ.5 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కోవద్దు

- ఇంధనం గురించి భయపడాల్సిన అవసరంలేదు...
- కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ ఆర్ ఎల్ ఎన్ రాజు

**కుషాయిగూడ** సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దు ఇంధన కొరత అంటూ వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి వాహన దారులు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల మీదకు వచ్చి బారులు తీరుతూ ఇబ్బందులు ఎదుర్కోవద్దు అని ట్రాఫిక్ సీఐ ఆర్ ఎల్ ఎన్ రాజు వాహన దారులకు తెలిపారు. రోడ్లపైకి ఒక్కసారిగా రావడం వల్ల ట్రాఫిక్ అంతరాయంతో పాటు వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కోవడం పట్ల స్పందిస్తూ పెట్రోల్ బంకుల వద్ద నుండి రోడ్లపై వరకు బారులు తీరుతున్నారని ఇంధన కొరత ఏమాత్రం ఉండబోదని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై
## హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన



**హైదరాబాద్** ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని పాటిఘనాపూర్ విలేజ్ ఆనందనగర్ లేఔట్లో రహదారులు, పార్కులతో పాటు ప్రజావసరాలకు కేటాయించిన స్థలాల ఆక్రమణలను పరిశీలించారు.

1980 వ సంవత్సరం 92 ఎకరాల్లో 1109 ప్లాట్లతో గ్రామపంచాయతీ అనుమతి పొందిన లేఔట్ వేశారు. ఇందులో కొన్ని ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ కూడా వచ్చింది. ఆనందనగర్ కాలిని పేరిట ఉన్న లేఔట్ హద్దులను చెరిపేసి వ్యవసాయ భూమిగా చిత్రించారు. ధరణి ద్వారా పాస్ బుక్స్ సృష్టించి కబ్జా కి పాల్పడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లేఅవుట్లో ప్లాట్లు ఉన్న బాధితులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆక్రమణలు జరిగిన తీరును కమిషనర్ కు వివరించారు. లే అవుట్ ప్రకారం పార్కులు, రహదారులు గుర్తించి ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు.

## షర్మిల నిరసన

**కడప** అరటి రైతుల పక్షాన కడపలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వినూత్న ప్రదర్శన నిర్వహించారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అరటి గెలలు లోడ్ చేసిన వాహనాన్ని స్వయంగా నడుపుకుంటూ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. అరటి గెలలతో జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.

## సచివాలయ ఉద్యోగిపై
## దాడి హేయమైన చర్య...

- కఠిన చర్యలకు ఉద్యోగ సంఘాల డిమాండ్...
- కమిషనర్, జిల్లా ఎస్పీ చర్యలు చేపట్టాలి...
- వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెంగల్ రాయులు



**తిరుపతి:** తిరుపతి మున్సిపల్ పరిధిలోని 25/1 వార్డు ప్రకాశం రోడ్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మిన్ సెక్రటరీ నాగార్జున పై దాడి జరిగింది. పన్ను చెల్లించాలని కోరినందుకు స్థానిక సీ ఎన్ ప్రింటర్స్ యజమాని వసంత కుమార్ తన అనుచరులతో కలిసి నాగార్జున పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో బాధితుడు నాగార్జున చొక్కా చిరిగిపోవడమే కాకుండా తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగి పై జరిగిన ఈ దాడిని వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చంగల్ రాయులు తీవ్రంగా ఖండించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఎస్పీలను కోరారు.

## వెస్ట్ బ్రూక్ స్కూల్ ను ప్రారంభించిన మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్

**హైదరాబాద్** జీవితంలో అసాధ్యం అనేది లేదని తమ గురువులు నేర్పారు. అది ప్రతి విద్యార్థికి కూడా వర్తిస్తుందని ప్రముఖ సామాజిక వేత్త, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి అన్నారు. మాదాపూర్లోని కావూరి హిల్స్ వేదికగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన వెస్ట్బ్రుక్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సుధా రెడ్డి ప్రారంభించారు. ప్రతి పిల్ల వాడికి తల్లి మొదటి గురువు, అలాంటి తల్లి హృదయంతో సంజనా ఈ పాఠశాలను వ్యాపారదృ క్పథంతో కాకుండా, తల్లిదండ్రుల దృక్పథంతో ప్రారంభించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఫౌండర్ సంజనా రెడ్డి మాట్లాడుతూ.. ఒక తల్లిగా తన వ్యక్తిగత అనుభవం నుంచి ఈ పాఠశాల ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్య క్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం..



**ప్రకాశం** దొనకొండ మండలంలోని "రైతన్న మీకోసం కార్యక్రమం" అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో టీం సభ్యులు అయినటువంటి పశు సంవర్ధక సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి,ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, పిఎసిఎస్, మార్కెటింగ్ అధికారులు, నీటి సంఘం సభ్యులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వీరందరూ ప్రతి రైతు కుటుంబాన్ని కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని అందించి రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ ఆరవల్లిపాడు, వద్దిపాడు, పడమటి వెంకటాపురం గ్రామాలలో జరుగుతున్నటువంటి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతన్న మీకోసం 6 రోజుల వారోత్సవాలలో (16-03-2026 నుండి 18-03-2026 వరకు మరియు 23-03-2026 నుండి 25-03-2026 వరకు) భాగంగా జరగబోవు రైతన్న మీకోసం రైతు కుటుంబాల సర్వేని గ్రామ వ్యవసాయ సహాయకులు సమర్థవంతంగా నిర్వహించి, ఈ కార్యక్రమం యొక్క 5 విధానాల కార్యాచరణ అయినటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి రైతన్నకు పెట్టుబడి సాయం తదితర అంశాల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ, పెట్టుబడి తగ్గించి అధిక లాభం పొందే విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించాలని తెలియజేశారు. పాడి రైతులకు కూడా సాంకేతిక సలహాలు అందించి వారి ఆదాయాన్ని పెంచే దిశగా ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులు " ఏపీ ఎయిమ్స్" యాప్ వలన కలిగే ప్రయోజనాలను గురించి మరియు క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు గురించి రైతులకు వివరించాలని, ఇంకా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోకుండా మిగిలి ఉన్న రైతులను గుర్తించి పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, సురేంద్ర, వీరాంజనేయులు, కమల, విన్ని బాబు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం.

- రూ 2 లక్షల ఆస్తి నష్టం.



**రుద్రవరం.** మండలంలోని హరినగరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దట్టమయింది. గ్రామస్తుల వివరాల మేరకుగ్రామానికి చెందిన భేతి కనకమ్మ ఇంటిలో తెల్లవారుజామున హఠాత్తుగా మంటలు వ్యాపించి గుడిసెపూర్తిగ దగ్ధమైందన్నారు. ఈ ప్రమాదంలో వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం, టీవీ, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి అన్నారు. ప్రమాదంలో దాదాపు 2 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఇంటిలో మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలను ఆర్పీ వేశారు. కాలిన గుడిసెను విఆర్ఓ పుల్లయ్య పరిశీలించారు. నష్టం వివరాలను నివేదిక గా తయారుచేసిరెవెన్యూ అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

# దేవరలో అపశృతి




**సి. బెలగల్ మార్చి 24** మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామంలో శ్రీ సుంకుల పరమేశ్వరి దేవరలో అపశృతి జరిగింది. గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న వేళ్ల మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన కురువ శివ 28 సం, గుండెపోటుకు గురై అకస్మికంగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కురువ గువ్వల ఈరన్న, నాగమ్మల మూడవ సంతానం శివ. మృతునికి 8 సంవత్సరాల క్రితం కోసిగి మండలం సాతనూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరి తో వివాహం జరిగింది. మృతుడు మంగళవారం గ్రామంలో జరుగుతున్న సుంకుల పరమేశ్వరి దేవర లో పాల్గొని సాయంత్రం బంధువుల సమక్షంలో మంచి చెడులు మాట్లాడు కొనిచుండగా అకస్మాత్తుగా ఒక్కసారి గుండెపోటుకు గురై కుప్పకూలాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రధమ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు. మృతునికి భార్యతోపాటు ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. దీంతో గ్రామంలో జరుగుతున్న దేవరలో వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలో అలముకున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

- కలెక్టర్ హెచ్చరిక
- అట్రాసిటీ కేసులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
- అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థల కేటాయింపు పనులు పూర్తి చేయాలి
- ఆవాస యోజన గృహాలు లబ్దిదారులకు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలి
- జిల్లా ఎస్పీ కేసులపై జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు





**తిరుపతి** తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ప్రజల దృష్టిని ఆకర్షించింది. జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్‌పర్సన్ ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, సివిల్ రైట్స్ డే ప్రతి నెలా నిర్వహించి ఎస్సీ, ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. భూ సమస్యలు, ఇళ్ల పట్టాలు, అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి అంశాలపై కమిటీ సభ్యులు విన్నవించుకోగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడంపై హౌసింగ్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన కేసులను జాప్యం లేకుండా పరిష్కరించాలని, లా అండ్ ఆర్డర్ పాటిస్తూ బాధితులకు న్యాయం జరగేలా చూడాలని తెలిపారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తమ నియోజకవర్గంలోని భూములు, ఇళ్ల పట్టాలు, అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి సమస్యలపై వివరించి, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు, ఆర్డీఓలు, డిప్యూటీ కలెక్టర్లు, సాంఘిక సంక్షేమ అధికారులు, బిసి వెల్ఫేర్ అధికారులు, డీఆర్‌డీఏ పీడీ,ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ అధికారులు,డీవీఎంసీ సభ్యులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోదాడలో హోటళ్లపై సివిల్ సప్లై
# అధికారుల మెరుపు దాడులు

**- 30 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం**



**కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో సివిల్ సప్లై అధికారులు మంగళవారం ఒక్కసారిగా తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని పలు హోటళ్లలో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు ఈ దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం 30 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.?సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం విడివిడిగా పట్టణంలోని పలు హోటళ్లను తనిఖీ చేసింది. అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార ప్రయోజనాల కోసం వాడుతున్న యజమానులపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత హోటల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గృహ వినియోగ గ్యాస్‌ను వ్యాపార అవసరాలకు వాడటం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో అక్రమ గ్యాస్ వినియోగాన్ని అరికట్టేందుకు భవిష్యత్తులో కూడా నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి

**- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత డీసీపీ బి. రామ్ రెడ్డి**



**పెద్దపల్లి** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" మూడో దశ కార్యక్రమంలో రామగుండం పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే స్టేషన్ లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి , గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు.డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు.

మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని స్కీంకు
# రూ.10 లక్షల విరాళం

**తిరుపతి,** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి బుధవారం రూ.10 లక్షల విరాళం అందింది.విజయవాడలోని ఆయూష్ ఆసుపత్రిలో ప్రముఖ వైద్య నిపుణులు డా. ఉప్పాల చక్రపాణి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు.తిరుపతిలోని టీటీడీ ఈవో నివాసంలోని ఛాంబర్‌లో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకి డీడీని దాత అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. కోడెల శివరామకృష్ణ పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై
# విద్యార్థులకు అవగాహన



**రాజపేట** రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేంద్రియ వ్యవసాయ రైతు స్వరణ్ పాల్ సింగ్ హాజరై విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్‌గా బోధించారు.ఈ సందర్భంగా ఆయన సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సహజ పద్ధతుల ద్వారా పంటల సాగు, ఆరోగ్యానికి దాని ప్రయోజనాలు గురించి వివరించారు. రసాయనాల వినియోగం తగ్గించి ప్రకృతి సహజ పద్ధతులను అనుసరించాలనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సులోనే సేంద్రియ వ్యవసాయం గురించి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించడం ఉందని పేర్కొన్నారు.

## కపిలతీర్థంలో కోదండరాముడి చక్రస్నానం

**- భక్తి వైభవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం కపిలతీర్థంలోని పుష్కరిణిలో నిర్వహించిన చక్రస్నానం ఎంతో వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకను దర్శించేందుకు విశేష సంఖ్యలో భక్తులు హాజరై పుణ్యస్నానాలు ఆచరించారు. రాత్రి నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ముందుగా ఉదయం 7.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు పల్లకిలో కపిలతీర్థానికి వేంచేశారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామలక్ష్మణులతో పాటు చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు స్వీకరించి భక్తులకు కటాక్షం ప్రసాదించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

## ఏడుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్** ఏడుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అ పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇటీవల తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేసారు. దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు లపై పిటిషన్ దాఖలయింది. కౌంటర్ దాఖలు చేయాలని పార్టీ మారలేదన్న ఏడుగురు ఎమ్మెల్యేలకు కోర్టు ఆదేశం ఇచ్చింది. విచారణ వచ్చేనెల 16కు వాయిదా వేసింది.

## వృద్ధ తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకులకు కౌన్సిలింగ్



**సిద్దిపేట** సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట త్రీ టౌన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పాముకుంటా నర్సయ్య- ఎల్లవ్వ దంపతులు తమ ముగ్గురు కుమారులు యాదగిరి, కిష్టయ్య, దేవయ్యలకు తమ కష్టార్జిత ఆస్తులను సమానంగా పంచి ఇచ్చినప్పటికీ, సరైన పోషణ పొందడం లేదని 18-03-2026 న సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టాటా లక్ష్మీబాబు. ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి కుమారుని ప్రాథమిక బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని వృద్ధాప్యంలో ఆదరించడం, పోషణ ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ చూడడం కుమారుల కర్తవ్యమని వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పే కాకుండా చట్టపరంగాను శిక్ష అర్హులని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం కుమారులు తమ తల్లిదండ్రులను ఇకపై సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల ఖర్చులకు సరైన డబ్బులను అందిస్తామని, అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు అందరూ కలిసి వైద్యసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ టాటా లక్ష్మీబాబు మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్ వృద్ధుల గురించి ప్రత్యేక దృష్టి సారించినందున వృద్దులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకుల గురించి ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించబడునని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ మన సంస్కృతిలో భాగమని, ప్రతి కుటుంబం దీనిని కచ్చితంగా పాటించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఖమ్మంపల్లి గ్రామానికి స్వయంగా వెళ్లి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలిస్తానని తెల్పినారు. ఇన్స్పెక్టర్ జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పరిష్కారమవడంతో వృద్ధ దంపతులు పాముకుంటా నర్సయ్య-ఎల్లవ్వలు పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఏసీ కెనాల్ సాగునీటిపై
# రైతులకు ఆందోళన వద్దు

**- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**కడప** కేసీ కెనాల్ రైతులు సాగునీటిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. రైతులు కేసి కెనాల్ కింద సాగుచేసిన రెండవ పంటకు వచ్చే నెల 15వ తేదీ వరకు సాగునీరు వస్తుం దన్నారు.. కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల సాగునూరు పైఆందోళన చెందుతున్నవిషయన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే సాగునీటిని వచ్చే నెల వరకు విడుదల చేయాలని కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.. కేసీ కెనాల్ అధికారులతో సైతం మాట్లాడిన ఎమ్మెల్యే కు అధికారులు కచ్చితంగా నీటిని వదులుతామన్నార నీ చెప్పారన్నారు .. సుంకేసుల నుండి కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేయడం జరిగింది రెండు మూడు రోజుల్లో ప్రవాహం కూడా పెరుగుతుం దన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా రెండవ పంట పండించు కోవాలని రైతులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్లో తనిఖీలు సిలిండర్లు స్వాధీనం

**బ్రహ్మంగారిమఠం** కడప జాయింట్ కలెక్టర్. కడప డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్. బద్వేల్ ఆర్డిఓ వారి ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టిన రెవిన్యూ అధికారులు ఈ క్రమంలో బ్రహ్మంగారిమఠం మండలంలో పరిసర ప్రాంతాలలో వివిధ హోటల్లో తనిఖీలు చేసిన రెవెన్యూ అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గ్యాస్ వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు.తనిఖీ సుమారు 8 గ్యాస్ సిలిండర్ లు స్వాధీన పరచుకున్న అధికారులు.యస్ శివశంకర్ సిఎస్డిటి, విజిలెన్స్ అధికారులు మొదలైన వారు పాల్గొన్నారు

## ఆస్తి తగాదాలతో గొడ్డలితో
# దాడి చేసిన తమ్ముడు

**మంచిర్యాల** చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన జోగురు రాజయ్య (48) పై ఆస్తి తగాదాల కారణంగా అతని తమ్ముడు, కుటుంబ సభ్యులు గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో రాజయ్య తీవ్రంగా గాయపడ్డారు. మొదట చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ముఖాముఖి



**హైదరాబాద్**దనల్గొండ జిల్లా ప్రజాప్రతిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు మందుల శ్యామ్యుల్ , వేముల వీరేశం,జయవీర్ రెడ్డి,బాలు నాయక్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఈడి లు, ఆర్ఎం లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.మహా లక్ష్మి ద్వారా పెరిగిన రద్దీ దృశ్య అవసరమైన బస్సులు, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆర్టీసీ లో పెండింగ్ పనులు, కొత్త బస్సులు అవసరమైన నియోజకవర్గాలు , గ్రామాలకు కొత్త రూట్లలో బస్సులు,బస్ స్టేషన్ల అభివృద్ధి పలు అంశాలపై ఎమ్మెల్యేలు ఆర్టీసీ అధికారుల దృష్టికీ తీసుకొచ్చారు. ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన అంశాలపై నివేదిక తయారుచేసి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ప్రభుత్వ గోడౌన్లపై విజిలెన్స్ పంజా

**కడప** ప్రొద్దుటూరులో ప్రభుత్వ బియ్యం గోడౌన్లపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండానే గోడౌన్లలోకి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ బృందం ప్రవేశించింది. ప్రభుత్వ రేషన్ బియ్యం పక్కదారి పడుతుందన్న ఫిర్యాదులపై అధికారులు సీరియస్ అయ్యారు. స్టాక్ రిజిస్టర్లను ఇన్-అవుట్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. గోడౌన్లలో నిల్వ ఉన్న బస్తాల సంఖ్యపై ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించారు. రేషన్ బియ్యం మాఫియాతో సిబ్బందికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీసారు. గోడౌన్ ఇన్చార్జ్ మరియు సిబ్బందిని విచారించారు. రికార్డుల్లో అవకతవకలు గమనించినట్లు ప్రాథమిక సమాచారం కీలక పత్రాల స్వాధీనం చేసుకున్నారు. పేదలకు అందాల్సిన బియ్యం గోడౌన్ల నుంచే మాయమవుతున్నాయన్న ఆరోపణలపై లోతైన విచారణ చేస్తున్నారు. .

## ఎల్‌పీజీ రీఫిల్ నిబంధనల్లో
# మార్పులు లేవు..

**- బుకింగ్‌పై వదంతులు నమ్మొద్దు**
**- పెట్రోలియం శాఖ**

ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ రీఫిల్ బుకింగ్ గడువును మార్చారంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా నిరాధారమైన, తప్పుదోవ పట్టించే కథనాలని స్పష్టం చేసింది. ఎల్‌పీజీ కనెక్షన్లకు సంబంధించి రీఫిల్ బుకింగ్ నిబంధనల్లో ఎలాంటి మార్పులు చేయలేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ (ఓనీఖఔఉ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన (ఖఓజజ) లబ్ధిదారులకు 45 రోజులు, ఇతరులకు 25 నుంచి 35 రోజుల గడువు విధించినట్లు ప్రచారం జరిగింది. ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే రీఫిల్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించింది. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాత, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత వినియోగదారులు మరో సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చు.ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అనవసరంగా ఆందోళనతో సిలిండర్లను బుక్ చేసుకోవద్దని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. దేశవ్యాప్తంగా సరిపడా ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. దేశంలోని అన్ని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా పుష్కలంగా ఉన్నాయని పేర్కొంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (ఃఖఅఒ) కూడా ఖండించింది.ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చమురు, గ్యాస్, సరఫరా వ్యవస్థలపై దృష్టి సారించేందుకు కేంద్రం ఏడు ఉన్నతస్థాయి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

## మార్చి 26న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**- మార్చి 27న ధ్వజారోహణంతో మహోత్సవాల ప్రారంభం**

**ఒంటిమిట్ట / తిరుపతి,** ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయం పురాతన, చారిత్రక ప్రాశస్త్యం కలిగినది. ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్ఠితమై ఉండటంతో ఒంటిమిట్టను "ఏకశిలా నగరం"గా కూడా పిలుస్తారు.మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం మూలవిరాట్టులకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చనలు నిర్వహిస్తారు.సాయంత్రం 6 గంటల నుండి అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య అంకురార్పణ శాస్త్రోక్తంగా జరుగుతుంది. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ట, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ నిర్వహిస్తారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## వరంగల్ జిల్లా జిల్లాలో
# స్కానింగ్ సెంటర్ నిర్వాకం

**- కడుపు నొప్పితో ఉన్న బాలిక కు గర్భవతి అని తప్పుడు రిపోర్టు.**



**వరంగల్** నర్సంపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లో తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. కడుపు నొప్పితో వచ్చిన చిన్నారి బాలికకు గర్భిణీగా ఉందని, తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం కలకలం రేపింది., ఈ రిపోర్ట్ చూసి షాక్కు గురైన కుటుంబ సభ్యులు వెంటనే మరో నర్సింగ్ హోమ్లో పరీక్షలు చేయించగా బాలికకు గర్భం లేదని.చిన్న ఆరోగ్య సమస్య మాత్రమే, ఉందని వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు.స్కానింగ్ సెంటర్కు వెళ్లి వైద్యుడిని నిలదీసి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్ల. పనితీరుపై మరోసారి ప్రశ్నలు లేవుతున్నాయి.

## కౌతాళం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో
# చలివేంద్రం ఏర్పాటు

**- పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ దుస్తులను పంపిణీ**




**కౌతాళం** మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ పాల్ దినకర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు దాహర్తి ని తీర్చేందుకు ఎంపిడిఓ పి.గోపాల్ చేతుల మీదుగా చలివేంద్రం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరిగేకొద్దీ గ్రామ ప్రజలు వాడాదెబ్బ తగలకుండా అప్రమత్తం గా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు తెలియజేశారు. అలాగే అధికారుల చేతుల మీదగా గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అధికారి రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్ , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని
# ఉపసంహరించుకోవాలి : సిపిఎం




**ఆత్మకూరు :** రాష్ట్ర ప్రభుత్వం అప్పు తెచ్చుకోవడానికి కేంద్రం విధించిన షరతులకు అంగీకరించి, ప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 22 (మార్చి 23న)ను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, జి. నాగేశ్వరావు, వీరన్న లు డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగ సమర్థతను పెంచడానికి సంస్కరణలు తీసుకువస్తున్నానని ప్రజలను మభ్యపెట్టిన ప్రభుత్వం యొక్క అసలు నైజం ఈ జీవోతో బయటపడింది. కావున ప్రజలకు తీవ్ర హాని కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని .సాధారణ వినియోగదారులందరికీ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయడానికి ముందు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు వాటిని బిగించాలని ఈ జీవోలో పేర్కొనడం ద్వారా ఇకపై రాష్ట్రమంతటా స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తారని స్పష్టం అవుతోంది. ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలను ఆయా శాఖాధిపతుల (హెచఓడి), వేతన చెల్లింపు అధికారుల (డిడిఓ) వారీగా స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను బిగించాలని జీఓ 22లో పేర్కొన్నారు. చెల్లించిన డబ్బు మేరకు కరెంటు వినియోగించాక రీఛార్జి చేయకపోతే డిస్కనెక్ట్ చేయాలని జీవోలో ఆదేశించారు. ఎన్నో ప్రభుత్వ శాఖల్లో నెలవారీ కాదు కదా ఏడాది నాటికి కూడా బిల్లులు చెల్లించని పరిస్థితి ఉంది. కనుక ఈ మీటర్లు బిగించాక బిల్లుల చెల్లింపు తేడా వస్తే విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర సామూహిక ప్రజా వినియోగ భవనాలకు హఠాత్తుగా కరెంటు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. విద్యార్థులు, ఆయా తరగతుల ప్రజలు కష్టాల పాలవుతారు. గతంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్యమాలు ఆందోళనలు చేయడమే గాక హైకోర్టులో కేసు కూడా దాఖలు చేశారు. ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించిన వారు అధికారానికి వచ్చాక ఇలా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడడం తగదు. ప్రజలపై విద్యుత్ భారాలు వేయడంలోనూ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల విషయంలోనూ గత వైసిపికి, ఇప్పటి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఏమీ తేడా లేదని విధితం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుకు సంబంధించిన జీవో 22ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. హానికరమైన విద్యుత్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకుసిద్ధం

## ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

**- పోరుమామిళ్ల పార్లమెంట్ నియోజక వర్గంగా ప్రొద్దుటూరు..**
**- కడప జిల్లాలో కొత్తగా పెరుగనున్న మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు**

కడప రూరల్, పోరుమామిళ్ళ, ఎర్రగుంట్ల అసెంబ్లీ నియోజక వర్గాలుగా ఏర్పడే అవకాశం× ప్రస్తుతం జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి కడప పార్లమెంట్ నియోజకవర్గం ఒక్కటి మాత్రమే ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో అసెంబ్లీ స్థానాలు కడప రూరల్, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల ఏర్పడితే వీటి సంఖ్య 10కి చేరుతుంది. ఇదే జరిగితే పార్లమెంటు స్థానం సైతం ఒకటి పెరుగుతుంది. ప్రొద్దుటూరు కేంద్రంగా ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, బద్వేలు, పోరుమామిళ్ల కలిసి పార్లమెంట్ నియోజకవర్గం అవుతుందని చర్చించుకుంటున్నారు. కడప, కమలాపురం, మైదుకూరు, పులివెందుల కడప పార్లమెంట్ నియోజకవర్గంగా కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. ఇవన్నీ ఊహాగానాలే, నియోజకవర్గాల పునర్విభజన జరగాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సి ఉంది.× ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు సీట్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ తాజా ప్రతిపాదనతో అసెంబ్లీ స్థానాలు 263, లోక్ సభ సీట్లు 38 కి చేరుకుంటాయి. మహిళా ప్రాతినిధ్యం కూడా పెరగనుంది.

## జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే
# పుట్టా సుధాకర్ యాదవ్ సమావేశం

**- కలెక్టర్‌తో సమస్యలపై చర్చించిన పుట్టా**



**కడప** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న మరియు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారు విస్తృతంగా చర్చించారు. అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడానికి అదనపు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.అలాగే, "స్మార్ట్ కిచెన్" అనే వినూత్న ఆలోచనతో పాఠశాల పిల్లలకు మెరుగైన, పరిశుభ్రమైన భోజనం అందిస్తున్నందుకు స్కోచ్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని ఎమ్మెల్యే సన్మానించారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న కలెక్టర్ సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖ అధికారులకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## భార్యపై కోపంతో రెండేళ్ల కూతురుని
# కడతేర్చిన తండ్రి

**- సపోటా పండులో ఎలుకల మందు కలిపి హత్య,**
**- అనంతరం తాను ఆత్మహత్యాయత్నం**



**యాదాద్రి భువనగిరి** సంస్థాన్ నారాయణపురం మండలం లక్ష్మమ్మగూడెంలో తమ కూతుళ్లు మేఘన(2), మయూరి(9 నెలల)తో రవి, స్వాతి అనే దంపతులు నివసిస్తున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా, మూడు నెలల క్రితం చిన్న కూతురిని తీసుకుని స్వాతి పుట్టింటికి వెళ్లగా, తండ్రితో పెద్ద కూతురు వుంటోంది. పెద్ద కూతురుని కూడా తన వద్దకే పంపాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా, పెద్ద మనుషుల సమక్షంలో దంపతులు, వారి కుటుంబ సభ్యులు చర్చలు జరిపారు. పరువు పోయిందనే కోపం, కూతురు దూరం అవుతుందనే బాధలో, తన పెద్ద కూతురుకి సపోటా పండులో ఎలుకుల మందు కలిపి ఇచ్చి, తాను కూడా ఎలుకల మందు తాగి రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వారిని ఆసుపత్రికి తరలించారు. చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందింది. రవి పరిస్థితి విషమంగా వుంది. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రంతో సమన్వయం లేని రాష్ట్ర ప్రభుత్వం

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్** పెట్రోల్, డీజిల్, గ్యాస్ అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు సరైన భరోసా ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. అవసరాలకు అనుగుణంగా స్టాక్స్ పెట్టుకుని ఉంటే ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండేది కాదు. యూరియా కొరత తో రైతులు ఎలా ఇబ్బంది పడ్డారో చూశాం. కేంద్ర ప్రభుత్వం తో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకోవడం లేదు. యుద్ధం జరుగుతున్న దేశాల్లో ఇబ్బంది లేదు.. యుద్ధం లేని దేశాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. కొరతని ముందుగా ఊహించలేక పోవడమే సమస్యకు కారణం. పెట్రోల్, డీజిల్, గ్యాస్ లేకపోతే పొద్దుగడవదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలననారు.ఎమ్మెల్యే డాక్టర్ కె .సంజయ్ మాట్లాడుతూ 70 వ ట్రిప్పులో రేవంత్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ తీసుకురాలేదు. ప్రజల్లో భయాందోళనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా ప్రజల్లో భయాందోళనలకు గురిచేస్తుంది. ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసం కల్పించాలని అన్నారు.

# పెట్రోల్,డీజిల్ కొరత లేదు

**- రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు**
**- ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి**
**- వదంతులతో ఆందోళన చెందకండి**
**- రాష్ట్ర ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు.ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు.రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు.డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని,ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు.దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.

## దంతన్‌పల్లి పి.హెచ్.సిలో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్:** మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఉట్నూర్ మండలం దంతన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ నుండి వచ్చిన ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆప్తాల్మాలజీ వంటి ఆరు రకాల స్పెషలిస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు, రక్తహీనత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వీటి నివారణకు ప్రజలు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని సూచించారు. ఆర్.ఎం.పిల వద్దకు వెళ్లి అనవసరంగా యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అర్హులైన వైద్యుల సలహా మేరకే మందులు వాడాలని వివరించారు. రక్తహీనత సమస్య ఉన్నవారు ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ టాబ్లెట్లను క్రమం తప్పకుండా వాడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించే పలు సూచనలు చేశారు.అనంతరం దంతన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడుతూ, పనుల్లో వేగం పెంచి వర్షాకాలానికి ముందే నిర్మాణాలు పూర్తి చేసెల ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇసుక కొరత, బిల్లుల చెల్లింపులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారులు సాధన, మనోహర్, టిబి ప్రోగ్రామ్ అధికారి సుమలత, తహసిల్దార్ రఘునాథ్, ఎంపీడీవో రామ్ ప్రసాద్, సర్పంచ్ అంకవ్వ, ఉప సర్పంచ్ మోబిన్, వైద్య సిబ్బంది, ఏఈ లు దివ్య, వంశీ, లబ్ధిదారులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

అక్షరగళం



## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని

# వెల్లడించిన శృతి హాసన్



వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.

## ఇష్టమైన వారు దూరమవుతారని తెలిసినా..

# ఆ బాధ తప్పదు": త్రిష ఎమోషనల్ వీడియో!



దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది అందాల భామ నటి "త్రిష". తమిళ చిత్రసీమలో నిత్యం వార్తల్లో నిలిచే నటి త్రిష, ఇటీవల విజయ్‌తో సంబంధించిన వివాదాల కారణంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తన పెంపుడు జంతువులతో కూడిన మరో కోణాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. కాగా త్రిషకు కుక్కల పట్ల అమితమైన ప్రేమ ఉంటుందని తెలిసిందే. "కొడుకు"గా భావించి ఎన్నేళ్లుగానో పెంచుకున్న జోరో, 2024 చివరిలో మరణించడంతో ఆమె తీవ్ర మనోవేదనకు లోనైంది. ఆ సమయంలోని సోషల్ మీడియా పోస్టులు ఆమె అనుబంధాన్ని స్పష్టం చేశాయి. ఆ బాధ నుండి నెమ్మదిగా కోలుకున్న త్రిష, 2025 ఆరంభంలో ఇజ్జీ అనే శునకాన్ని దత్తత తీసుకుని, కూతురిలా పెంచుతోంది. ఇటీవల ఇజ్జీకి స్నానం చేయిస్తున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, అందులోని వాత్సల్యం చాలా మందిని ఆకర్షించింది. "పెంపుడు జంతువులను పెంచడం కష్టమైనా, ఆనందం ఎంతో ఎక్కువ" అని పలువురు వ్యాఖ్యానించారు. ఆ తర్వాత త్రిష పంచుకున్న మరో వీడియో తీవ్ర చర్చకు దారితీసింది. "కుక్కలు మనకంటే తక్కువగా జీవిస్తాయని తెలిసినా, జీవితంలోకి ఆహ్వానిస్తాం. అవి దూరం అయినప్పుడు మనసు ముక్కలవుతుందని తెలిసినా, ఆ బాధను మళ్లీ అనుభవించడానికి సిద్ధపడతాం." ఈ వ్యాఖ్యలు అభిమానులను ప్రభావితం చేశాయి. త్రిష ఇంకా జోరోను తలచుకుని బాధపడుతోందని దీని ద్వారా స్పష్టమైంది. ఇక తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించింది. మధ్యలో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ భామ.. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాతో మళ్లీ ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. అయితే థగ్ లైఫ్, ఐడెంటిటీ, విదాయమర్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించలేకపోయాయి. ప్రస్తుతం త్రిష తమిళంలో కరుప్పు.. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర సినిమాల్లో నటిస్తుంది. అలానే విజయ్ సేతుపతితో 96 సీక్వెల్ లో నటించనుంది.

## రామ్‌చరణ్ రేపటి నుంచి షూటింగ్‌లో పాల్గొంటారు: 'పెద్ది' సినిమా టీమ్



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ గాయపడిన ఘటనపై 'పెద్ది' సినిమా టీమ్ స్పందించింది. ప్రస్తుతం రామ్‌చరణ్ కోలుకుంటున్నారని తెలిపింది. చిత్రం షూటింగ్ జరుగుతున్న సమయంలో సెట్స్‌లో ఆయన కుడి కంటికి స్వల్పగాయమైనట్లు తెలిపింది. ఈ గాయానికి గాను చికిత్స తీసుకున్నట్లు వెల్లడించింది. రామ్‌చరణ్‌కు అయిన గాయంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని అభిమానులకు సూచించింది. ఈ గాయంపై ఎలాంటి అనవసర ప్రచారాలను నమ్మవద్దని కోరింది. ఈ గాయం నుంచి కోలుకుంటున్న రామ్‌చరణ్ రేపు చిత్రీకరణలో పాల్గొంటారని వెల్లడించింది. రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతుండగా స్వల్పగాయమైంది. గాయమైనచోట నాలుగు కుట్లు పడినట్లుగా తెలుస్తోంది. కాగా, ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావిస్తున్నారు.


## బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న

# రణ్‌వీర్ సింగ్ మూవీ



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన మోస్ట్ అవేటెడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్: ది రివెంజ్ బాక్సాఫీస్ వద్ద అప్రతిహత జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ భారీ సీక్వెల్ విడుదలైన తొలి రోజు నుంచే కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం 6 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇండియాలో మాత్రమే ఈ సినిమా రూ.687.43 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం విశేషం. సుమారు 3 గంటల 49 నిమిషాల భారీ రన్ టైమ్ ఉన్నప్పటికీ ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. యాక్షన్, ఎమోషన్, దేశభక్తి అంశాల మేళవింపుతో సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ ఆదరణే కలెక్షన్ల రూపంలో కనిపిస్తోంది. వీక్‌డేస్‌లో కూడా సినిమా ప్రభంజనం కొనసాగుతోంది. 5వ రోజు: రూ.65 కోట్లు, 6వ రోజు (మార్చి 24): రూ.56.55 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. మంగళవారం థియేటర్ల ఆక్యుపెన్సీ 36.6% గా నమోదవ్వడం సినిమా స్టామినాను చూపిస్తోంది. కేవలం ఆరు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు సాధించడం ద్వారా ధురంధర్: ది రివెంజ్ వేగంగా రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరే దిశగా దూసుకుపోతోంది. ఇదే ట్రెండ్ కొనసాగితే, బాలీవుడ్‌లో అత్యంత వేగంగా 1000 కోట్ల మార్క్ అందుకున్న చిత్రంగా రికార్డు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 17,910 షోలతో సినిమా భారీగా ప్రదర్శితమవుతోంది. హిందీ వెర్షన్: రూ.52.00 కోట్లు (36.7% ఆక్యుపెన్సీ), తెలుగు వెర్షన్: రూ.3.10 కోట్లు (42.0% ఆక్యుపెన్సీ), తమిళ వెర్షన్: రూ.1.10 కోట్లు రాబట్టగా తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమాకు మంచి స్పందన రావడం గమనార్హం. జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ఆకట్టుకున్నాడు. అతనితో పాటు అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెరిశారు. ఈ సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా, ముఖ్యంగా 26/11 ముంబై ఉగ్రదాడులు నేపథ్యంగా తెరకెక్కిన అండర్‌కవర్ ఆపరేషన్ కథతో ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తోంది.

## ప్రముఖ యాంకర్ శ్రీముఖి 'ఫుర్సత్' రెస్టారెంట్‌తో హాస్పిటాలిటీ రంగంలోకి అడుగు



**హైదరాబాద్,** మాధాపూర్‌లోని క్యాపిటల్ పార్క్, హైదరాబాద్ లో ప్రముఖ టెలివిజన్ వ్యక్తిత్వం శ్రీముఖి సమక్షంలో ఫుర్సత్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. శ్రీముఖి తన పార్ట్నర్స్ శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులు, మీడియా ప్రతినిధులు, ఆహ్వానితులు హాజరై, మల్టీ-కుయిజిన్ వంటకాలతో పాటు ఆకర్షణీయమైన వాతావరణాన్ని కలిపిన ప్రత్యేక డైనింగ్ కాన్సెప్ట్‌ను ఆస్వాదించారు.ఫుర్సత్ రెస్టారెంట్ ప్రారంభ సందర్భంగా శ్రీముఖి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ:"నాకు భోజనం చాలా ఇష్టం, ముఖ్యంగా చికెన్ వంటకాలు?బిర్యానీ, ఇంటి స్టైల్ కర్రీలు చాలా ఇష్టం. అలాగే వెజిటేరియన్ వంటకాలు కూడా నేను ఇష్టపడతాను. ఫుర్సత్ రెస్టారెంట్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఇది కేవలం ఒక రెస్టారెంట్ మాత్రమే కాదు?ఇది ఒక అనుభూతి, ఒక వాతావరణం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి రిలాక్స్ అవ్వడానికి ఇది మంచి ప్రదేశం. అందుబాటు ధరలు, ప్రత్యేక వంటకాలు నల్లి గోష్ట్ బిర్యానీ?, మరియు సుమారు ×300 మంది కూర్చునే సదుపాయంతో పాటు బ్యాంక్వెట్ సౌకర్యాలు కలిగి ఉండటం వల్ల, హైదరాబాద్‌లో మంచి ఆహారం మరియు వేడుకల కోసం ఒకే చోటుగా ఫుర్సత్ నిలుస్తుందని ఆశిస్తున్నాం," అని అన్నారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం..

# అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు. గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20-30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154